
# మాక్ పార్లమెంట్



మా కాలనీలో స్టూడెంట్స్ కోసం మా కమిటీ అప్పుడప్పుడు వాళ్ళకి ఉపయోగపడే కార్యక్రమాలు కండక్ట్ చేస్తుందన్న విషయం మీకు గుర్తుండే ఉంటుంది.

అందులో భాగంగానే సెక్స్ ఎడ్యుకేషన్స్ కార్యక్రమం నిర్వహించటం, అది అభాసు పాలవటం అందరికీ తెలిసిన సంగతే! అదసలు ఎడ్యుకేషన్ కాదు– పరమ బూతు ప్రోగ్రాం అని కాలనీ వాళ్ళందరూ మమ్మల్ని ఆ తరువాత కొద్ది రోజులపాటు చీల్చి చెండాడేశారు.

అంచేత ఈ సారి అలా అభాసుపాలయ్యే కార్యక్రమాల జోలికిపోకుండా కొంచెం డిగ్నిఫైడ్‌గా ఉండే ప్రోగ్రాం ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. కానీ అదేమిటో ఓపట్టాన తెమలలేదు.

"క్విజ్ ప్రోగ్రాం పెడదాం– కావాలంటే ఫైనల్ రౌండ్‌కి టీవీ కవరేజ్ కూడా ఇప్పించవచ్చు" అన్నాడు చంద్రకాంత్.

అందరూ అతని వేపు చిరాగ్గా చూశారు.

"టీవీలో క్విజ్ ప్రోగ్రామ్స్‌తోనే తలనొప్పిగా ఉంటే మళ్ళీ ఇక్కడ కూడానా?" విసుక్కున్నాడు రంగారెడ్డి.

"పోనీ నేను స్టూడెంట్స్ అందరికీ యాక్టింగ్ కోర్సులు కండక్ట్ చేస్తాను. యాక్టింగ్‌లో నేను సుప్రీమ్‌కదా! ఈ మధ్య నేను "రెండో మొగుడు-మూడో ప్రియుడు" సినిమాలో సబిన్‌స్పెక్టర్ వేషం వేసినప్పుడు నా డైలాగ్ డెలివరీకి సెట్లో వున్న వాళ్ళంతా ఆపకుండా రెండు నిమిషాలు క్లాప్స్ కొట్టిన విషయం మీకూ తెలుసు!" అన్నాడు జనార్థన్.

"మాకా విషయం తెలీదే" అనాడు శాయిరామ్.

"తెలీదా? అన్ని పేపర్లోనూ సినిమా కాలమ్‌లో వేశారు మరి- మీరు ఆరోజు పేపర్స్ చూళ్ళేదేమో-"

అందరూ అనుమానంగా మొఖాలు చూసుకున్నారు.

వాళ్ళకు టైమిస్తే పరిస్థితి రివర్స్ అవుతుందేమోనని డౌటొచ్చి మళ్ళీ అందుకున్నాడతను.

"కేవలం నా పాత్ర వల్లే సినిమా యాభై రోజులు ఆడుతుందని బయ్యర్స్ అందరూ ముక్తకంఠంతో ప్రొడ్యూసర్‌తో చెప్పారట-" గర్వంగా అందరి వేపూ చూశాడతను.

"నిజమే అయుంటుందిలే- మేము నమ్ముతున్నాం! ఎందుకంటే- యాక్చువల్‌గా ఆ సినిమా రెండొందరోజులు ఆడాల్సింది గానీ ఆ పాత్ర నువ్ వేయటం వల్ల యాభై రోజులే ఆడుతుందని వాళ్ళు అనుకుని ఉంటారు" అన్నాడు రంగారెడ్డి.

అందరూ కేకలూ ఈలలూ వేయడంతో అతను అర్జంటుగా వెళ్ళిపోయాడక్కడి నుంచి

"పోనీ రికార్డ్ డాన్స్ ప్రోగ్రామ్స్ పెడదాం" అన్నాడు శాయిరామ్. "అవయితే అందరూ తెగ ఎంజాయ్ చేస్తారు-"

ఆ మాటకు స్టూడెంట్స్ అంతా ఉత్సాహంగా తప్పట్లు కొట్టి శాయిరామ్‌ని సపోర్ట్ చేశారు గానీ మిగతా వాళ్ళంతా ససేమిరా వీల్లేదని పట్టుపట్టారు.

"ఇలాంటివి చూళ్ళేక ఛస్తున్నాం! అయినా దానివల్ల పిల్లలకేమయినా విజ్ఞానమా, వంకాయలా? అలాంటి చెత్తవద్దు" అంటూ అరచారు పెద్దాళ్ళు.

చాలాసేపు తర్జనభర్జనలు తర్వాత చివరకు ఒక ఫ్రీడమ్ ఫైటర్‌గారు లేచి మైక్ ముందుకొచ్చి సలహా ఇచ్చాడు.

"నన్నడిగితే- అడగరని తెలుసనుకోండి- ఒకవేళ అడిగితే- అయినా ఇంతవరకూ ఎప్పుడయినా నాలాంటి ఓల్డ్ పీపుల్ సలహా అడిగారు కనుకనా, ఇప్పుడడగడానికి - అయినా గానీ- ఒకవేళ ఇప్పుడు అడిగితే..."

అలా సైలెంట్‌గా ఊరుకుంటే అతను తన చాదస్తంతో మమ్మల్ని చీల్చి చెండాడతాడని మాకు అనుభవ పూర్వకంగా తెలుసు కాబట్టి ఒక్కసారిగా ఆయన స్పీచ్‌కి అడ్డుపడ్డాం-

"స్పీచ్ వద్దు! మీ సజెషన్ ఏమిటో ఒక్క ముక్కలో చెప్పి దిగిపోండి" కొంచెం

కటువుగానే అన్నాడు గోపాల్రావ్.

"ఇంతకాలం మీరు నిర్వహిస్తోన్న చెత్త ప్రోగ్రామ్స్ అన్నీ చూశాక ఇవాళ ఈ సలహా ఇవ్వాలనిపించింది-"

"ఒక్క ముక్కలో చెప్పమన్నాం కదండీ- మళ్ళీ సాగదీస్తారెందుకు?" అరచాడు చంద్రకాంత్.

"మీరు ఫ్రీడమ్ ఫైటర్నని ఎన్నిసార్లు చెప్పినా, ఇక్కడ నమ్మేవారెవరూ లేరు- ఎందుకంటే మీ ఆవిడే చెప్పింది- మీరు తెల్లోడింట్లో తోటపని చేస్తూండేవారని..."

అతనికి కోపం వచ్చింది.

"మీరు వట్టి తెలివి తక్కువ వెధవలు! నా మాట నమ్ముతారా, మా ఆవిడ మాట నమ్ముతారా?"

"మీ ఆవిడ మాటలే నమ్ముతాం" ఖరాఖండీగా చెప్పాడు రంగారెడ్డి. "ముందు మీ సజెషన్ ఏమిటో చెప్పండి-"

"నా సలహా ఏమిటంటే- మనం ఎంతో కష్టపడి స్వాతంత్ర్యం సంపాదిం చుకున్నాం! ఎన్నికలు నిర్వహించుకున్నాం! పార్లమెంటు ఏర్పరచుకున్నాం- పార్లమెంట్లో వేసే ప్రశ్నలు, సమాధానాలు, చర్చలు, ఓటింగ్ పద్ధతులు- ఇవన్నీ భావిభారత పౌరులకు తెలియాలంటే మాక్ పార్లమెంట్ ప్రోగ్రాం చేయించండి! దానివల్ల కాలనీలో అందరికీ కూడా మన పార్లమెంట్ గురించీ, పార్లమెంట్ మెంబర్స్, మంత్రులు, స్పీకర్ గురించీ, వాళ్ళు తీసుకొచ్చే చట్టాల గురించీ మన డెమొక్రసీ గురించీ అన్ని వివరంగా తెలుస్తాయ్."

అందరూ తప్పట్లు కొట్టారు.

"మంచి సలహా! అదే ప్రోగ్రాం కావాలి!" అరచారు కొందరు.

"నిజంగానే మంచి అయిడియా!" అంటూ మైక్ అందుకున్నాడు శాయీరామ్.

"ఈ రోజుల్లో వస్తోన్న చెత్త సినిమాలు, టీవీ ప్రోగ్రామ్స్ వల్ల ఈ జనరేషన్ నాశనమయి పోతోంది కాబట్టి- పిల్లలను కరెక్ట్‌పాత్‌లో పెట్టాలంటే మాక్ పార్లమెంట్ లాంటి ప్రోగ్రామ్స్ ఎంతో అవసరం!"

అందరూ ఆనందంగా వప్పుకోవడంతో మాక్ పార్లమెంట్ నిర్వహించడానికి నిర్ణయం జరిగిపోయింది.

రంగారెడ్డి మైక్ ముందుకొచ్చాడు.

పార్లమెంట్‌గానీ, రాష్ట్ర అసెంబ్లీగానీ ఎలా నిర్వహింపబడతాయో, మన కాలనీ జర్నలిస్ట్ గోపాల్రావ్‌గారు విద్యార్థులకు ట్రైనింగ్ ఇస్తారు" అన్నాడతను.

అతని మాట పూర్తి కాకుండానే విద్యార్థులంతా నినాదాలు చేశారు.

"మాకేం ట్రైనింగ్ అక్కర్లేదు- మేము పార్లమెంట్ సమావేశాలు టి.విలో చూస్తూనే

వున్నాం! న్యూస్ పేపర్లలో చదువుతూనే వున్నాం! కనుక ఈజీగా చేసేయగలం" అంటూ అరచారు ఆవేశంగా.

అయితే వాళ్ళలా వయొలెంట్‌గా రియాక్ట్ అవడానికి ఒక కారణం వుంది.

అంతకు ముందోసారి కాలనీ స్టూడెంట్స్‌కి "జర్నలిజం" క్లాసులు కండక్ట్ చేశాడు గోపాల్రావ్- అతని వాగ్ధాటికి - మొదటి క్లాస్ మొదటి అరగంటలోనే విద్యార్థులంతా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని పారిపోయారు.

అది గుర్తుంచుకునే ఇప్పుడిలా గోపాల్రావ్ క్లాసులకు వ్యతిరేకంగా అరచి ఉంటారని మాకు అర్థమయింది. అయితే ఆ మాట బయటకు చెప్పలేదు.

చెప్తే గోపాల్రావ్ ఫీలవుతాడు.

"అయితే మాక్ పార్లమెంట్ కండక్ట్ చేయడానికి నెలరోజులు టైమివ్వ మంటారా?" అడిగాడు రంగారెడ్డి.

విద్యార్థులంతా నవ్వారు.

"నెలా? 48 గంటలు చాలంకుల్- ఎల్లుండి ఆదివారం కదా! ఆరోజు చేసేద్దాం-"

ఆదివారం ఉదయం పదిగంటల కల్లా కాలనీలో ఆడామగా అంతా వేదిక దగ్గర కిటకిట లాడిపోయారు. చాలామందికి పార్లమెంట్‌లోనూ, అసెంబ్లీలోనూ ఏం జరుగుతుందో సరిగ్గా తెలీక పోవటమే అందుక్కారణం. సమావేశం పదిన్నరకల్లా ప్రారంభమై ఒకటిన్నరకు ముసిగిపోవాలని స్పీకర్ పాత్రలో ఉన్న స్టూడెంట్ ఎనౌన్స్ చేశాడు.

"ప్రతీ సెషన్‌లోనూ మొదటి గంట ప్రశ్నోత్తరాల కోసం కేటాయించబడుతుంది. గనుక ఇప్పుడు ప్రశ్నలు సమాధానాలు ప్రారంభించవచ్చు.-"

ముందుగా ఒక స్త్రీ మెంబర్ లేచి నిలబడింది.

"అధ్యక్షా ! మొన్న జరిగిన ఎలక్షన్లో రూలింగ్ పార్టీ పెద్ద ఎత్తున రిగ్గింగ్ చేసినట్లు మాకు రుజువులు దొరికాయ్- అంతేకాదు. రూలింగ్ పార్టీ ఎమ్మెల్యేలు డబ్బు పంచుతూండగా తీసిన వీడియో కాసెట్లు కూడా మా దగ్గరున్నయ్-"

ఆమె మాటలు పూర్తి కాకుండానే రూలింగ్ పార్టీ వాళ్ళందరూ విరుచుకుపడ్డారు.

"ఏమ్- ఏంటే ఆ కూతలు? నువ్వూ నీ పార్టీ చేసిందేమిటి? ఎలక్షన్ ముందురోజు ఓటర్లందరికీ మందు బాటిల్స్ పంచిపెట్టలేదంటే నువ్వు? ఆ ఫోటోలు కూడా మా దగ్గరున్నాయే-"

దాంతో ఆ స్త్రీ ఉగ్రురాలయింది.

"అరే నంగా బాడుకవ్! నువ్ తీసిన ఫోటోలన్నీ బోగస్ ఫోటోల్రా! నీ మనుషుల్నే పెట్టి తీయించిన ఫోటోల్రా అవి!"

దాంతో రూలింగ్ పార్టీ వాళ్ళందరూ ఆమె వేపు దూసుకొచ్చారు.

"జుట్టు ఊడదీసి తంతా లం..""

స్పీకర్ హడావుడిగా లేచాడు.

"దయచేసి కూర్చోండి! ప్లీజ్ కూర్చోండి! ప్లీజ్– ఆ మాటలీన్న రికార్డుల నుంచి తొలగించబడతాయ్–" అంటూ అరుస్తున్నాడు. అతని అరుపులు పట్టించుకోకుండా అందరూ మోండా మార్కెట్లో లాగా పెద్దగా అరవటం మొదలుపెట్టారు. స్పీకర్ మాటలెవరూ వినిపించుకోవటం లేదు.

మూడు పార్టీల వాళ్ళూ పోడియం దగ్గరకు దూసుకొచ్చారు. ఒకరినొకరు తోసుకుంటూ బూతులు తిట్టుకుంటుంటే మార్షల్స్ వచ్చి అందరినీ విడదీశారు.

గొడవ సర్దు మణగ్గానే ఒక విద్యార్థి అపోజిషన్ బెంచీల్లో నుంచి లేచి నిలబడ్డాడు.

"అద్దెక్షా! మా జిల్లాకలెక్టరు, ఎస్పీ, మాజీ ఎమ్మెల్యే కొడుకూ కలసి సిండికేటయి, కంట్రాక్టర్లతో కుమ్మక్కయి పనులు చేయకుండానే చేసినట్లు చూపించి నిధులన్నీ తినేశారు. అంతేకాదు, హైవే మీద వెళ్ళే వాహనాలన్నిటి దగ్గర టోల్‌టాక్స్ అక్రమంగా వసూలు చేస్తున్నారు. ఇదేమిటని అడిగినోడిని మర్డర్ చేయిస్తున్నారు. కిందటి నెల మా ఊళ్ళో సోంరెడ్డిని మర్డర్ చేసింది ఈ సిండికేటే అద్దెక్షా!..."

అంతవరకూ మాట్లాడగానే రూలింగ్ పార్టీ వోళ్ళు పదిమంది లేచి నిలబడ్డారు.

"ఒరే సూదిరెడ్డీ! నోటికొచ్చినట్లు కూశావంటే మక్కెలిరగదంతా! నీయవ్వ– కంట్రాక్టర్ల దగ్గర నువ్వూ తిన్నావ్ కదురా– పతివ్రతలా మాట్లాడుతున్నావేంది?"

"ఏంట్రా? నేను తిన్నాననా? ఇప్పుడే ఋజువు చెయ్యరా దమ్ముంటే– చెయ్యలేకపోతే ఇక్కడే అద్దెక్ష సాక్షిగా చెప్పు తీసుక్కొడతా–"

"ఏంది? సెప్పుచ్చుకొడతావా? నువ్ కొడతావుంటే ఈడేం గాజులు తొడుక్కున్నారను కొన్నావా? నిన్నీ అద్దెక్ష కుర్చీ కిందే ప్రాణంతో పాతిపెడతారా–"

"రారా ఎవడెవడిని పాతిపెడతాడో సూద్దాం! రారా నా కొడకా– దమ్ముంటే రా–"

ఇద్దరూ చొక్కా చేతులు పైకి మడుస్తూ దగ్గరవుతూంటే మిగతా సభ్యులు వాళ్ళని సమాధాన పర్చడానికి ప్రయత్నించసాగారు.

"నువ్వూరుకో సూదిరెడ్డీ– ఆడి సంగతి బయట తేల్చుకుందాం–"

"నువ్ వెనక్కురా ఎంకటయ్య నాయుడూ! ఆడి కెట్టాగూ మన చేతిలోనే చావు రాసిపెట్టుందిలే! లిస్ట్‌లో సోంరెడ్డి తర్వాతి పేరు ఈడిదే వుండి– టోల్‌టాక్స్ ఆడి ముఠావోళు ళ్ళ మాత్రం అయిదేళ్ళు తినలేదూ! నువ్వూరుకో–"

స్పీకర్ అరుస్తూనే ఉన్నాడు– గొంతు పగిలేట్లు–

"ఇదిగో ప్లీజ్– మీకేరా చెప్పేది. చిల్లర్ సాలేగాళ్ళలారా! ప్లీజ్– ఇదిగో–

లంజాకొడకా– నువ్ మనిషివా– పసువ్వా?

ఇద్దరూ వెనక్కు తగ్గి మళ్ళీ తమ సీట్ల దగ్గర నిలబడ్డారు.

"అద్దెక్షా! నీకు తెల్సో తెలీదో– మా మాజీ ఎమ్మెల్యే గాడికి ఆ జిల్లా కలెక్టర్ స్వయానా బామ్మర్ది– అలాగే ఆ ఎస్పీ దూరబ్బంధువు– ఆడి కంట్రాక్టర్లు లోకల్ గూండాలు– ఆళ్ళే టోల్‌టాక్స్ బెదిరించి వసూలు చేస్తున్నారు. అందుకే ఆ కలెక్టర్నీ, ఆ ఎస్పీని బదిలీ చేయమని ఎప్పట్నుంచో కోరతన్నా! అయినా ఆ రెవిన్యూ మంతిరి ఆళ్ళకే కొమ్ము కాస్తున్నాడు. ఎందుకంటే ఆ మినిస్టర్‌కీ ఆరు లక్షల్రూపాయలు నెలనెలా లంచాలిస్తున్నారు–"

దాంతో మినిష్టర్ కోపంగా లేచి నిలబడ్డాడు.

"ఇదిగో– మధ్యలో నా పేరెత్తావంటే పళ్ళు రాలగొడతా! నువ్ ఆ ఊళ్ళో పదేళ్ళ నుంచీ చేస్తున్న అక్రమాల లిస్ట్ నా దగ్గరుంది. అది బయట పెట్టానంటే పెజలే ఎంటపడి నడిరోడ్డున నరుకుతారు నిన్ను– నువ్ అరిచి తన్నుకు చచ్చినా సరే– ఆళ్ళను ట్రాన్స్‌ఫర్ చేసే ప్రసక్తే లేదు– ఏం పీక్కుంటావో పీక్కో–"

స్పీకర్ లేచి నిలబడ్డాడు.

"ఇలా ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సభా మర్యాదకు భంగకరం! ప్లీజ్ సిడౌన్! కూర్చోండి–"

"అది కాదు అద్దెక్షా– ఆ లంజాకొడుక్కేమయినా బుద్ధీ జ్ఞానెం ఉందా అసలు?"

"దయచేసి కూర్చోండి – ప్లీజ్ – కూర్చోండి ప్లీజ్– దయచేసి కూర్చోండి – ప్లీజ్ సిడౌన్– ప్లీజ్–"

"వాళ్ళు లోఫర్స్ లాగా మాట్లాడబట్టే నేనూ అలా మాట్లాడాల్సి వస్తోంది అద్దెక్షా–"

"దయచేసి కూర్చోండి ముందు–"

"నువ్ తొక్కలో మినిస్టరయినంత మాత్రాన కొమ్ములొచ్చినయ్యనుకోకు! నీ అంతు చూస్తా! నీ జాతకం బయట పెడతా–"

"ఏంట్రా నా జాతకం నువ్ బయట పెట్టేది– నేనేం చేసినా అన్నీ ఓపెన్‌గానీ చేస్తాన్రా! తప్పు చేసినా సరే– నా పెజలకు చెప్పి, ఆళ్ళ ఆశీర్వాదం తీసుకు చేస్తాన్రా– నీలాగా నిన్ను నమ్ముకున్నోడినే నడిరోడ్ మీద మర్డర్లు చేసే వంశం కాదు మాది–"

"దయచేసి శాంతించండి! ఇద్దరూ కూర్చోండి ప్లీజ్ సిడౌన్–"

"ఏందిరా? నేను శాంతించాలా? ఆడూ నువ్వూ ఒకటే పార్టీ గదాని ఆడినే సపోర్ట్ చేస్తావా? ఈ కొశ్చనేయడానికి నాకు అధికారం లేదా? ఇదిగో అద్దెక్షా! మూడు రోజుల కిందటే నేనీ కొశ్చెన్ రాసిచ్చా–"

"పోనీ ఈ కొశ్చెన్‌ని మోషన్‌గా ప్రవేశపెట్టండి! ప్లీజ్– నేను చెప్పేది వినిపించుకోండి–

ఈ ప్రశ్ననే మోషన్‌గా ప్రవేశపెట్టండి–"

"ఏంది? మోషన్‌గా ప్రవేశ పెట్టాలా? ఏం? ఎందుకు మోషన్ తేవాలి! సప్లిమెంట్ కొశ్చెన్ ఏయడానికి నాకు అధికారం లేదా? అహ అధికారం లేదా అనడుగుతున్నా–" రాజ్జెంగం వప్పుకోదా? అహ! నాకు తెల్వకడుగుతా?"

"నీయవ్వ– ఇదుగో అద్దెక్షా! నువ్వద్దెక్షయితే అవ్వచ్చు గానీ ఇలాంటి దగుల్బాజీ కూతలు కూయకు! ఆ నర్సిరెడ్డికి, సోదరికీ ఒక రూలూ నాక్కొక్కడికి ఒక రూలునా? ఆళ్ళనేమో ఇట్టమొచ్చిన కొచ్చిన్లే యనిస్తావ్, నేనేయబోతే మోషన్లూ, సప్పీల్‌మెంట్లూ అంటూ అగ్గి పెడతావా? సెయిర్‌మెన్లుగా ఆళ్ళ నేసినందుకు ఆళ్ళు నీకు మామూళ్ళు కలెక్షన్లు సేసి ఇస్తున్నారనా ఈ వెధవ నాటకం? సర్లే! నీ సమాధానమూ వద్దు. ఆ మంతిరి సమాధానమూ వద్దు గానీ బయట సూసుకుంటానులే! నా కొచ్చెన్లకు సమాధానం ఎట్రాదో నేను చూసుకుంటాలే" అంటూ కూర్చున్నాడతను.

స్పీకర్ రెండోపేరు పిలిచాడు. వెంటనే అపోజిషన్‌లో నుంచి మరో వ్యక్తి లేచి నుంచున్నాడు.

. "అధ్యక్షా! ఈ మధ్య అదేదో న్యూసెన్స్ పేపర్లో లోఫర్స్ తుపాకుల కొనుగోలు విషయంలో వందకోట్లు కమీషన్, ప్రభుత్వంలో కొందరు మింగేసినట్లు రాశారని అదివరకే చెప్పా! ఎన్నిసార్లు కొచ్చెన్లేసినా ఆటిని ఎలవ్ చేయట్లేదు. కారణం ఏంటి? మంత్రులందరికీ ఆ కమిషనులో వాటాలున్నాయి కాబట్టే ప్రభుత్వం అట్లా చేస్తోందని నేనంటున్నా!"

అతని మాట పూర్తి కాకుండానే ఒకేసారి అధికార పార్టీ సభ్యులు నలుగురు లేచారు.

"ఏరా బాడుకవ్! మేము మీ అపోజిషనోల్ల లెక్క నంగాగాళ్ళ మనుకున్నావ్ బే! మీరు స్టేట్‌ని రూలింగ్ గిట్ట జేసినప్పుడు మీరెన్ని దందాలు జేయలే! ప్రైవేట్ బస్సులను ఆర్టీసీకి కంట్రాక్ట్ తీసుకున్నప్పుడు ఎన్ని పైసల్దిన్నరో మాతాన ఎకౌంట్ లేదనుకుంటిరా? హెల్‌మెట్ కంపెనీ వాళ్ళ దగ్గర ఎన్ని పైసల్దిన్నారో మాకు ఎరుకలేదా? మన్మానే లాండ్‌సీలింగ్‌ల మినహాయింపులు, బదలాయింపులు దునియా దునియా జేసిన్రు! మీర్జేసినవన్నీ మాకెరుక! అయినగానీ మేము ఎప్పుడయిన కొశ్చెన్జేసినామా?"

అతను మాట్లాడటం పూర్తి అవుతూనే అపొజిషన్‌లో మరికొంత మంది లేచి నిలబడ్డారు.

"అరేయ్ లక్ష్మణ్! జబాన్ సంబాల్ కే బాత్‌కరో! ఎవన్నుంటున్నావ్ రా బాడుకవ్ అని ! సాలే! ఇధరీ ఖతమ్ కర్‌దేతూ–" అంటూ మినిష్టర్ వేపు చూసి అరిచాడొకతను.

మినిష్టర్‌కి కోపం ఆగలేదు.

"నీ యవ్వ సదర్ బాడుకవ్! దమ్ హైతో మైదాన్‌మే ఉతర్నారే! అక్కడకెళ్ళి లావార్స్ మాటాలు మాటాడతావేం బే"

ఆ మాట వింటూనే అపొజిషన్ వాడు ఒక్క జంప్‌లో డెస్క్ దూకి వెళ్ళి మినిష్టర్ గల్లా పట్టుకున్నాడు. మినిష్టర్ అతనిని ఎత్తి కింద పడేయటానికి ప్రయత్నించాడు గానీ అతనితో పాటు తను బోర్లాపడి పోయాడు. అది చూసి మిగతా వాళ్ళందరూ కలబడి కొట్టుకోసాగారు. కుర్చీలు ఎగిరి పడుతున్నాయి.

మరోపక్క స్పీకర్ కుర్చీల కిందనుంచి "మార్షల్! వీళ్ళను బయటకు గెంటండి!" అంటూ అరచాడు. అరచిన వెంటనే నలుగురు రక్షకభటులు వచ్చి స్పీకర్ మీద కూర్చున్న అపోజిషన్ మెంబర్లు ఇద్దరిని బలవంతంగా పక్కకు లాగారు.

వాళ్ళ దాంతో రెచ్చిపోయి ఆ మార్షల్ మీదకు దూకి పీక పిసకబోయారు. మార్షల్ పాపం ఆఖరి శ్వాస వదలబోతుండగా మిగతావాళ్ళు వచ్చి అతనిని వాళ్ళ బారినుంచి రక్షించారు.

మార్షల్స్‌కి వళ్ళుమండి ఆ మెంబర్లు ఇద్దరినీ కాళ్ళూ చేతులూ కట్టి, కిందపడేసి బయటకు ఈడ్చుకెళ్ళసాగారు.

వాళ్ళిద్దరూ భయంకరంగా అరుస్తూ స్పీకర్‌నీ, మార్షల్స్‌నీ అసహ్యాకరమయిన పదజాలంతో తిడుతున్నారు.

అందరూ నినాదాలు, తిట్లు కేకలతో వేదికంతా తిరుగుతూ డాన్స్ చేయసాగారు.

ఆ డాన్స్‌ని మిగతావాళ్ళు సపోర్టుచేస్తూ ఈలలు వేస్తూ తప్పట్లు కొట్టసాగారు.

"వాళ్ళంతా పక్కా గూండాల్లాగున్నారు" అన్నాడు శాయిరామ్ నెమ్మదిగా.

ఈలోగా ప్రధానమంత్రిగానో, ముఖ్యమంత్రిగానో నటించిన వ్యక్తిని ఛాలెంజ్ చేస్తూ, తిడుతూ అతని దగ్గరకెళ్ళి నిలబడింది ఓ స్త్రీ మెంబర్.

అతని మొఖం కందగడ్డలా ఎర్రబడిపోయింది.

"నీయవ్వ! నిన్నుంచుకున్నోడిని రమ్మనే! ఆడికి సమాధానం చెప్తాం" అని అరుస్తున్నాడతను.

ఆమె ఆ మాటలకు మరీ రెచ్చిపోతోంది. ఈలోగా పోలీసులు వచ్చి వారందరినీ అరెస్ట్ చేసి బయటకు లాక్కుపోయారు ఈలోగా ఇంకెవరో వచ్చి బూతులు తిడుతూంటే స్పీకర్ అడ్డువెళ్ళాడు. స్పీకర్ జుట్టు పట్టుకున్నాడా మెంబర్. స్పీకర్ కేంచేయాలో తెలీలేదు. మార్షల్‌ని పిలిచాడు మళ్ళీ. కాని మార్షల్ ఈసారి స్పీకర్ మాట వినిపించుకోనట్లు బయటకు వెళ్ళిపోసాగాడు.

స్పీకర్ గట్టిగా అరుస్తుంటే ఒకడు స్పీకర్ ముందున్న మైక్ తీసుకుని విరచి అందులో ఓ ముక్కతో స్పీకర్ తలమీద కొట్టాడు.

అంతవరకూ నిశ్శబ్దంగా కూర్చున్న ఆ స్త్రీ మెంబర్ వేపు నలుగురు ఎమ్మెల్యేలు పరుగెత్తి ఆమెను స్టేజీ మధ్యకు ఈడ్చుకొచ్చారు. ఒకడు ఆమె జుట్టు ఊడదీస్తుంటే

మరొకడు చీర లాగేశాడు.

"ఏవే! మేము రిగ్గింగ్ చేసి గెల్చినామా? నీయవ్వ, నువ్ నీతిగా, నిజాయితీగా గెల్చినావా? ఎలక్షన్లే కాదే! నిన్ను కూడా రిగ్గింగ్ చేస్తామే! ఇప్పుడు నీ మొగుడెవడ్డొస్తాడో చూస్తాం! నిన్ను ఆ పాన్ డబ్బా నర్సింహ్మగాడు ఉంచుకున్నాడన్న విషయం ఎవడికి తెలీదే? ఆడ్ని రమ్మను నిన్నిడిపించటానికి. సమజయిందా?"

"ఏంట్రా రాజిగా! ఏమంటాందిది? మహాచాలూ కేస్‌రే! దీన్నొదలకు."

ఆమె కెవ్వుకెవ్వున కేకలేస్తూ హాలంతా తిరుగుతూ సగం ఊడిన చీర పట్టుకుని పరిగెడుతోంది. రూలింగ్ పార్టీ వాళ్ళందరూ ఆమె వెనుకబడ్డారు.

యథేచ్ఛగా అతి భయంకరమయిన బూతులు మాట్లాడుతూ ఆమె వెనుక పరిగెడుతున్నారందరూ. అది కేవలం మాక్‌పార్లమెంటనీ, వాళ్ళు చేసేదంతా సరదాకోసం చేస్తున్నారీ మాకు గుర్తులేకుండా పోయిందా క్షణంలో.

హఠాత్తుగా ఆ స్త్రీ మెంబర్ ఇంక పరుగెత్తలేక ఆగిపోయింది. అమాంతం నలుగురు ఆమెను పట్టుకుని రేప్ చేయడానికి ప్రయత్నించసాగారు.

ఇంక మేము ఉండబట్టలేకపోయాము.

ఆ స్త్రీ మెంబర్‌గా నటించిన డిటెక్టివ్ రచయిత్రి రాజేశ్వరి తల్లిదండ్రులు బిగ్గరగా అరుపులు, కేకలు పెట్టసాగారు.

"ఓర్నాయనో! మా బిడ్డను ఖరాబ్ చేస్తున్రు! రుకాయించండి! రుకాయించండి!" అంటూ వేదిక మీదరకు పరుగెత్తారు.

కొంతమంది ఆడాళ్ళు ఆ దృశ్యాలకు భయపడి పిల్లలను ఎత్తుకుని ఇళ్ళకు పారిపోసాగారు.

ఇంకొంతమంది ఆ స్టూడెంట్స్ మాట్లాడే బూతులు విని కోపంతో అరుస్తూ, మా కమిటివాళ్ళను, మాక్ పార్లమెంట్‌లో పాల్గొన్న కాలనీ స్టూడెంట్స్‌ని తిడుతూ ఆపమని గొడవ చేయసాగారు.

మేమంతా ఇక నిశ్శబ్దంగా వుండలేక పార్లమెంట్ ఆట ఆపేయించాము.

స్పీకర్ నెత్తి నిజంగానే పగిలినట్లుంది. రక్తం వస్తోంది.

"ఏమిటిది? మీకేమయినా బుద్ధుందా? ఈసారి డిగ్నిఫైడ్‌గా ఏదన్నా కార్యక్రమం ఏర్పాటు చేయించమని చెప్తే ఇంత అసహ్యకరమయిన బూతులు, రేప్‌లు ప్రదర్శిస్తారా? ఇదేం ఫామిలీస్ వుండే కాలనీ అనుకున్నారా సినిమా హాల్ అనుకున్నారా?" అంటూ పార్వతీదేవి, సావిత్రీదేవి, చంద్రమతి అంతా మా మీద విరుచుకుపడ్డారు.

"మాకేం తెలుసు? భలేవారే మీరు! మాక్ పార్లమెంట్ అయితే పిల్లా, పెద్దా, ఆడా, మగా అంతా కలిసి చూస్తూ ఎంజాయ్ చేస్తారనుకున్నాం. ఆ దొంగవెధవలు

ఇలాంటి పిచ్చి పనులు చేస్తారని మాకేం తెలుసు?" ఎదురుతిరిగాడు శాయిరామ్.

"ఏమోయ్! ఏమిటా కొట్లాటలు, బూతులు, రేప్‌లు? మీకేమయినా బుద్ధుందా?" అంటూ స్టూడెంట్స్ మీద విరుచుకుపడ్డాడు రంగారెడ్డి.

"అదేంటంకుల్! మాక్ పార్లమెంట్ ప్రదర్శించమని మీరేగా చెప్పింది?"

"అవునోయ్! అది సరిగ్గా చేయకుండా మధ్యలో ఈ తిట్లు, శాపనార్థాలు, రేప్‌లు, ఏమిటి?"

"పార్లమెంట్‌లోనూ, అసెంబ్లీలోనూ జరిగే సీన్లే చూపించాం అంకుల్! కొత్తవేమీ యాడ్ చేయనేలేదు. రేప్ సీన్ తమిళనాడు అసెంబ్లీలో జయలలితకు జరిగిందే కదా!"

"అంటే పార్లమెంట్‌లోనూ, అసెంబ్లీలో ఇలాంటివి జరుగుతుంటాయా" అనబోయి నాలుక్కరుచుకున్నాన్నేను. ఎందుకంటే వాళ్ళు చేసినవన్నీ దేశంలో ఎక్కడో ఓ లెజిస్లేచర్‌లో జరిగినట్లు నేనూ చదివాను. యాదగిరి మాత్రం కోపం అణచుకోలేకపోయాడు.

"ఏయ్! నీ యవ్వ- మంచిగ సదువుకొని, మంచి 'ఆదత్'లు చేస్కోమని చెప్తే ఇసంటి ఫాల్తూ కతలన్నీ చూసి ప్రాక్టీస్ జేస్తున్రా? పార్లమెంట్లు, అసెంబ్లీలు సూడమని ఎవ్రా చెప్పిండు మీకు? మీకేం దమాక్ ఖరాబున్నదా? గావాల్నంటే డబల్ మీనింగ్ తెలుగు సినిమాలు జూడండ్రి! తెలుగు సినిమాల్ల బూతుపాటలు ఇనండ్రి! మేము కాదనమ్! కానీ ఇదేం శౌక్‌రా పార్లమెంట్లు, అసెంబ్లీలూ చూసెడిది? ఫోండ్రి ఈడకెళ్ళి"

వాళ్ళంతా ఎవర్దారిన వాళ్ళు వెళ్ళిపోయారు.

మేము కూడా మౌనంగా అక్కడినుంచి కదిలాం.